# రాఖీ! రాఖీ!

— మహర్షి

లంచ్ టైమ్ అవుతుండగా ఆండాళ్ళు కెవ్వు కెవ్వున అరచి, దబదబ గుండెల మీద బాదుకుని వలవలా ఏడ్చింది. అంతలో ప్రక్క సెక్షన్‌లో పనిచేస్తున్న ఆండాళ్ళు భర్త పానకాలరావు పరుగెత్తుకు వచ్చి “ఏమైందే అలా అరిచావ్! ఎవడైనా చెయ్యిపట్టుకున్నాడా! ఇవాళ వాడి అంతు చూస్తాను” జబ్బ చరిచాడు.

“ఆ చరిచే జబ్బేదో ఇంట్లో చరిస్తే నాకు పిల్లలు పుట్టే గొడ్రాలినన్న పేరు పోయేది. అయినా నా అందానికి అంత అదృష్టం కూడానా? ఇటు చూడండి” అంటూ భర్తకు చూపించింది. “ఇది ఆఫీసు. ఎక్కడ బడితే అక్కడ ఏవి బడితే అవి చూపించకూడదే” పానకాలరావు గబుక్కున కళ్లు మూసుకుని గిరుక్కున వెనక్కి తిరిగాడు.

“దిగి వచ్చాడు రసికుడు. వెనకటి కొడ కదు...’

“వద్దు. వద్దు. మరీ అలాగ డీప్ ట్రాన్స్‌లో కెళ్లి నన్ను చిత్ర హింసపాలు వేయకు. విషయం చెప్పు” ప్రతిమాలాడు పానకాలరావు. ఆండాళ్ళు కళ్ళు తుడుచుకుంటు కుర్చీలో కూర్చుని వున్న శృంగారరావుని చూపించింది.

ఎప్పుడు కళకళలాడుతూ, తళతళ మెరుస్తు గల గల మాట్లాడుతూ, కిల కిలా నవ్విస్తూ (ముఖ్యంగా ఆడవారికి) సరదాగా వుండే శృంగారావు కూర్చుని గాలిలో గీతలు గీసుకుంటూ, తనలో తనే నవ్వుకుంటున్నాడు పాపం ఎవరినీ గమనించడం లేదు.

మరు నిముషంతో ఆఫీసంతా ఏకమై శృంగారరావు పరిస్థితి గమనించి అందరూ బావురుమన్నారు. ఇక మేనేజర్ క్రిందపడి దబదబా బాదుకుని ఏడుస్తున్నాడు.

అంతలో శృంగారరావు ప్రక్కింటి నంబియార్ గబగబా వస్తూ కట్టుకున్న తెల్ల లుంగీ అడ్డుపడి దభీమని క్రిందపడి. గబుక్కున లేచి దగ్గరికొచ్చి శృంగారరావుని చూసి లుంగీ బర్రున పైకిలాగి నోటిలో కుక్కుకుని బావురుమన్నాడు. మరుక్షణంలో ఆండాళ్ళు బేర్ బేర్‌మని అరచింది భయంగా. పానకాలరావు కంగారు పడ్డాడు.

కొలీగ్ రంగనాథం “నంబియార్ గారూ! మీరు కాస్త లుంగీ క్రిందకు దించి ఏడిస్తే బాగుంటుంది. అసలే ఆడవాళ్ళు భయపడుతున్నారు” అన్నాడు.


“ఏమప్పా! అలాంటెది. నేనుదా లుంగీ నోట్లో కుక్కకుండా ఏడిస్తదా మది మీద వర్షము కురుస్తది. అందుకా నేను లుంగీ కుక్కినా” చెప్పి లుంగీ క్రిందకులాగాడు.

శృంగారరావుకు ఏమైందో తెలియదు. పిచ్చి అనటానికి వీలులేదు.

నంబియార్ మేనేజర్ని చూసి మళ్ళీ లుంగీ పర్రున పైకిలాగి నోట్లోకుక్కుకుని బావురుమన్నాడు. మళ్ళీఆండాళ్ళు బేర్‌బేర్ మన్నది. పానకాలరావు విరాగ్గా “ఆయన లుంగీ ఎత్తినంత మాత్రాన ఏమి కనిపించలేదులే. ఆయనకు మోకాళ్ళ వరకు చారల డ్రాయరు వుందిగా” అన్నాడు.

అందరు తర్జన భర్జనలు జరుపుతున్నారు. అయినా శృంగారరావు తన ధ్యాసలో తానున్నాడు. మేనేజర్ బాధ మేనేజర్‌ది. శృంగారరావు చెప్పే శృంగార కబుర్లకు మురిసిపోయి, ఆనందంతో రోజుల దొర్లిస్తున్నాడు. ఇవాళ నుండి అతను కబుర్లు చెప్పక పోతే ఇక రాత్రికి అంతే! అదే అతని బాధంతా.

అందరి ఉద్దేశించి మరీ చెప్పాడు మేనేజరు. మీ అందరికీ ఇవాళ సెలవు యిస్తున్నాను. సాయంత్రంలోపు శృంగారావు ఇలా ఎందుకు అయ్యాడో తెలుసుకుని రావాలి. అలా సరయైన



ారణంతో ఎవరు ముందువస్తారో వారికి ఓ
ఇం క్రిమెంట్ యిస్తాను''
మేనేజర్ మాటలు పూర్తికాక ముందే ఎవరి
వాళ్ళు గబగబ కాళ్ళకు బుద్ధి చెబుతున్నారు.
ంబియార్ కూడా పరిగెత్తబోయి లుంగీ అడ్డం
డి క్రిందపడి లేచి, కంగారులో మళ్ళీ మళ్ళీ పడి
ళ్ళు నొప్పులు పుట్టేట్టుగా 'అయ్యా!
మ్మో! మురుగా!'' అంటూ స్కూటర్
క్కి కూర్చున్నాడు.
పానకాలరావు వెళ్ళక పోవడం గమనించి ఆం
ళ్ళు కుదిపి గుర్తుచేసింది.
''అవునవును పదపద'' అంటూ ఆండాళ్ళు
యి అందుకుని పరుగు పెట్టాడు. ఎవరి
తం వారిది. ఆ తొందరలో శృంగారరావు
డ్రస్ నంబియార్‌కి తప్ప ఎవరికీ తెలియదన్న
ంగతి గుర్తులేదు.
పానకాలరావు ఆండాళ్ళు వేయిపట్టుకుని రో
వెంట పరుగెడుతూనే వున్నారు. బస్సులో
తే ఆలస్యం అవుతుందని వారి ఆత్రం, వారికీ
ంగారరావు అడ్రస్ తెలియదు. అంతలో
ాఫిక్ కానిస్టేబుల్ కనకారావు అడ్డుపడ్డారు.'
మి? ఏమిటా పరుగు? ఆ అమ్మాయిని లేపు
పోతున్నావా?''
''లేదండి మాకు పెళ్ళయి పోయింది''
న్నాడు కంగారుగా పానకాలరావు.
భయంతో కంగారులో ఏందుకు పరుగెడు
న్నారో మరచిపోయారు. సమాధానం చెప్పలే
ోయారు.
బియార్ సరాసరి శృంగారరావు ఇంటి
ందు స్కూటర్ ఆపి, గబగబ ఇంటి మెట్లె
్తూ రెండు సార్లు పడ్డాడు. అయినా లెక్క
యక ఇంట్లోకెళ్ళి దబ్బున పడ్డాడు. శృంగారరా
భార్య కాంతం భయంగా అరచింది.
నేనండి నంబియార్‌ని'' అంటూ లేచి
నిలబడ్డాడు సర్దుకుంటూ.
''ఏమొచ్చింది ఇలా పడ్డారు. అయినా
యన ఇంట్లో లేరు. అన్నది సిగ్గుపడుతూ
బియార్ లుంగీ సగ్రుప పైకి లాక్కుని నో
కుక్కుకుని ''అది తెలిసే వచ్చినాను''
క్కున నవ్వాడు.
''ఓరి పిచ్చివోడా! మగాళ్ళు లేనప్పుడు వచ్చి
ళ్ళు (ఎడిట్) వేస్తే వూరుకుంటావా. అందు
న్ను అన్నయ్య అన్నాను. రక్షించండి. రక్షిం
డి. సేవ్‌మి. సేవ్‌మి. బచావ్? బచావ్?''
్గా అరచింది.
నంబియార్ కంగారు పడ్డాడు. గబుక్కున
తం నోరు మూశాడు.

''నేనుచెప్పేది వినండి. నేను అందుకు రాలేదు. మీ భర్తకు పిచ్చిదాపట్టింది. అది చెబుదామని వచ్చినా!'' వగరుస్తు భయంగా చూస్తూ చెప్పాడు.

''అమ్మయ్య! అందుకా వచ్చింది. నేనింకా ఏమో అనుకున్నాను'' అన్నది కాంతం అతన్ని వదిలించుకుని. నంబియార్ లుంగీ క్రిందకు లాక్కున్నాడు.

''ఏమైందట'' దీర్ఘం తీసింది.

''తెలియదమ్మా! అదిదా తెలుసుకుందామని వస్తిని'' అన్నాడు.

ఆమె హుషారుగా ఎగిరి గంతేసింది. పకపకా నవ్వుకున్నది. ఆమె పరిస్థితి అర్థం కాని నంబియార్ లుంగీ పైకి లాక్కుని నోట్లో కుక్కుకుని బావురుమని విలపించాడు. ఆమె బ్రతిమాలి, బుజ్జగించి, లాలించి మొత్తానికి శృంగారరావుకు పిచ్చి పట్టిన కారణం సంపాదించగలిగాడు.

★★★

సాయంత్రం నాలుగున్నరయి పోయింది. ఎవరికి వారు విచార వదనాలతో కూర్చుని వున్నారు. ఆండాళ్ళు భర్తను శాపనార్థాలు పెడుతున్నది. ఇంక్రిమెంట్ పోయినందుకు కాదు. పోలీస్ స్టేషన్‌లో పడిన మాటలకు సిగ్గుతో చితికి పోయింది. వాళ్ళు ఎన్నెన్ని ప్రశ్నలు ఎలా అడగవచ్చో అలా అడిగి, చివరకు మేనేజర్‌కు ఫోన్ చేయగా, ఆయన చెప్పిన మీదట వదిలేశారు.

సరిగ్గా నాలుగు గంటల నలభై అయిదునిముషాలకు నంబియార్ స్కూటర్ బయట స్టాండు వేసి ఆత్రంగా లోపలకొస్తుంటే లుంగీ అడ్డుపడి దభీ మని పడ్డాడు. మేనేజరు గబగబా వచ్చి అతన్ని లేపి విషయం చెప్పమని బ్రతిమాలాడు.

నంబియార్ ఆనందంగా లుంగీ పైకి లాక్కుని నోటికడ్డం పెట్టుకుని గలగలా నవ్వాడు. ఆండాళ్ళు బేర్‌మని అరవబోయి లోపల డ్రాయరు సంగతి గుర్తు కొచ్చి ఆగిపోయింది.

మేనేజర్ ముందుగా టైప్ చేయించి పెట్టిన ఇంక్రిమెంట్ లెటరు మీద నంబియార్ పేరు రాసి, అందించి విషయం చెప్పమని అడిగాడు. అప్పుడు నంబియార్ నోరు తెరిచాడు.

''నిన్న రాఖీ పండుగ కదా! వారందరి చేతా శృంగారరావుకి రాఖీ కట్టించిందట. వాళ్ళు కడితే కట్టారు. ఇంకా ఘోరమైన దేమిటంటే ఈయన గారి భార్య కూడా కోపంతో కుంగిపోతూ రాఖీ కట్టిందట. అప్పుడు మొదలయ్యాయి మన శృంగారరావుకు ఈ పిచ్చి చేష్టలు''.

## మనీషా కోయిరాల



మయను 20 సంవత్సరాలు. 13 చిత్రాల్లో నటించబోతుంది. రెమ్యునరేషన్ 3 లేదా 5 లక్షలు. ఆమె నటించిన సౌదాఘర్, ఫస్ట్ లవ్ లెటర్ చిత్రాలు రిలీజ్ అయ్యాయి. సెక్స్ అప్పీల్ అసలే లేదు. నేపాల్‌లో తాతల ఆస్తి చాలా వుంది. ఆమె డ్రెస్ డిజైనర్ ఆష్లే ఇలా చెవుతాడు. మనీషా డ్రెస్‌ల ఫిట్టింగ్ సరిగ్గా వుండదు. అందర్నీ ఆకర్షించే డ్రస్‌లు చాలా వేసుకుంటుంది.

### నాకోసం కాదు

బీరువా తాళం చెవులు కనిపించలేదని నా మీద కేకలేసావే సాయంత్రం. తాళం చెవులు కనిపించాయా? నిద్రపోతున్న భార్యను లేపి అడిగాడు పరాంకుశం.

''ఆ విషయాన్ని నిద్రలేపి అడగాలటండీ'' విసుక్కుంది తాయారు.

''నాకోసం కాదు తాయారూ! దొంగ గారు తాళం చెవులు అడుగుతుంటేనూ...'' అన్నాడు పరాంకుశం.

—జి.శ్రీదేవి, ఒంగోలు